నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# కామారెడ్డి
గురువారం 19 అక్టోబర్ 2023 THURSDAY, OCTOBER 19, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12

## స్పీకర్‌కు మద్దతుగా తీర్మానాల వెల్లువ


స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి బొకే అందజేస్తున్న కమ్మ సంఘ సభ్యులు

- మద్దతు ప్రకటించిన కమ్మ, నాయీబ్రాహ్మణ సంఘాలు
- భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం
- స్పీకర్‌కు తీర్మాన కాపీ అందజేత

వివరాలు 3లో


మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## పూలజన జాతర



- జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు
- ఆడిపాడి ఆకట్టుకున్న కవిత
- తరలివచ్చిన మహిళలు

**బోధన్** పట్టణం పూలసింగిడిగా మారింది. భారత జాగృతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ వేడుక జనజాతరను తలపించింది. మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవిత ఉత్సాహంగా ఆడిపాడారు. బతుకమ్మ విశిష్టతను వివరిస్తూ సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

– బోధన్, అక్టోబర్ 18

-వివరాలు 8 లో..

కామారెడ్డి నియోజకవర్గ నేతలతో సమీక్షిస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, కామారెడ్డి బల్దియా వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, నిట్టు వేణుగోపాల్



# కలిసికట్టుగా కదలాలి

## భారీ మెజార్టీ రావాలి

### ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్లాలి..

### కామారెడ్డి నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం

- ముఖ్యనాయకులతో హైదరాబాద్‌లో మంత్రి సమావేశం
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో జరిగిన భేటీలో..
- క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి
- ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా జవాబివ్వాలని ఆదేశం

**కలిసి కట్టుగా** ముందుకు సాగాలి. సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ తీసుకురావాలని మంత్రి కేటీఆర్ సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎలక్షన్ క్యాంపెయిన్ ఇన్‌చార్జి శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ సహా అన్ని మండలాల నాయకులు హాజరైన ఈ భేటీలో.. క్షేత్ర స్థాయి పరిస్థితులపై కేటీఆర్ ఆరా తీశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టడం, సోషల్‌మీడియాను సద్వినియోగం చేసుకోవడంపై పలు సూచనలు చేశారు. కేసీఆర్ స్వయంగా బరిలోకి దిగడంతో పోటీ ఏకపక్షంగానే ఉందని, కానీ భారీ మెజార్టీ కోసం అంతా కష్టపడి పని చేయాలని సూచించారు.

– నిజామాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

-వివరాలు IV లో..


అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

## నిర్భయంగా ఓటు వేయాలి

- ఓటరు జాబితాలో పేరును పరిశీలించుకోవాలి
- కలెక్టర్ జితేశ్ వీ పాటిల్
- కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

వివరాలు IV లో